



# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 234 | మార్చ్ 11 బుధవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# ధర్మసాగర్‌లో అక్రమ లే అవుట్‌ల దందా

## అధికారుల నిర్లక్ష్యమా..?

వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ పేరిట భారీగా సొమ్ము చేసుకుంటున్న వైనం

ధర్మసాగర్ మండలంలో అక్రమ వెంచర్ల యజమానుల దౌర్జన్యం




## ట్రంప్, నెతన్యాహు దురహంకారం-మోడీ మౌనం.

**మన దునియా,ఇంటర్నేషనల్ డెస్క్:మార్చి10**

ట్రంప్ సామ్రాజ్యవాద దురహంకారంతో, నెతన్యాహు జాత్యహంకారంతో ఇరాన్‌పై అత్యంత పాశవిక దాడి చేస్తున్నారు. అకస్మాత్తుగా ఫిబ్రవరి 28 తెల్లవారుజామున ఇరాన్ రాజధాని టెహ్రాన్ సహా అనేక నగరాలపై అమెరికా-ఇజ్రాయిల్ ఏకకాలంలో బాంబుల వర్షం కురిపించాయి. ఇరాన్ సుప్రీం నేతతో పాటు, ఆ దేశానికి చెందిన 40 మంది పాలనా, అధికార యంత్రాంగంలోని కీలక వ్యక్తులను తొలిరోజే హత్య చేశాయి. విద్యార్థినుల పాఠశాలపై బాంబుల దాడి చేసి 160 మంది చిన్నారులను బలితీసుకున్నాయి. విశాఖపట్నంలో జరిగిన ఐ.ఎఫ్.ఆర్ కి



## ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌కు ట్రంప్ వార్నింగ్

ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా మొజ్తబా ఖమేనీ నియామకం

"అతను ప్రశాంతంగా జీవించలేడు" అంటూ ఘాటు హెచ్చరిక

నియామకంలో తన ప్రమేయం ఉండాల్సిందని వ్యాఖ్య


పెరుగుతున్న అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు

## వంటగ్యాస్ ఆందోళన... ప్రధాని మోదీ కీలక సమీక్ష

10 శాతం మేర ఉత్పత్తి పెంచాలని ఇంధన ఉత్పత్తి కంపెనీలకు ఆదేశాలు

భారత రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయన్న కేంద్రం

దేశానికి 70 శాతం ఉత్పత్తులు ఇతర మార్గాల్లో వస్తున్నాయన్న కేంద్రం



## జాగృతి అధ్యక్షురాలు కవిత అరెస్టు?

**మన దునియా,ఖమ్మం జిల్లా:మార్చి 10**

ఖమ్మం నగర శివారులోని వెలుగుమట్ల భూ బాధితులకు మద్దతుగా రంగంలోకి దిగిన జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్ట్ చేశారు. వెలుగుమట్ల బాధితుల కోసం కవిత సోమవారం ఖమ్మంలో పర్యటించారు. ఈ క్రమంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. వెలుగుమట్ల బాధితులను పరామర్శించిన కవిత.. వారికి భూమి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. సోమవారం రాత్రి పునరావాస కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర బైఠాయించి ధర్నా చేశారు. ఈ క్రమంలో పోలీసులు, బాధితుల మధ్య తోపు లాట జరగడంతో.. అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారిం ది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు కవిత చేస్తున్న




మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# జాగృతి అధ్యక్షురాలు కవిత అరెస్టు?

(మొదటి పేజీ తరువాయి)

నిరాహార దీక్షను భగ్నం చేసి ఆమెను అరెస్ట్ చేశారు. కవితతో పాటు ఆమె మద్దతుదారులు మరో 33 మందిపై కేసు నమోదు చేశారు.ఖమ్మం నగర శివారు వెలుగుమట్ల వద్ద ఉన్న భూదాన భూమిలో గుడిసెలు వేసుకుని నివసి స్తున్న వారిని పోలీసులు ఫిబ్రవరి 24న అక్కడ నుంచి తరలించారు. వారు వేసుకున్న గుడిసెలను తొలగించారు. ఈ ఘటన రాజకీయ వివాదాన్ని రాజు చేసింది. ప్రతిపక్షాలు దీనిపై తీవ్రంగా స్పందిస్తున్నాయి.ఆ తర్వాత సోమవారం రాత్రి కవిత పునరావాస కేంద్రంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ క్రమంలో మంగళవారం తెల్లవారు జామున పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, బాధితుల మధ్య తోపులాట జరిగింది. ఈ తోపులాటలో ఓ మహిళా కానిస్టేబుల్ సొమ్మసిల్లి పడిపోయింది. బాధితులకు న్యాయం జరిగే వరకు నిరాహార దీక్ష విరమించేది లేదన్నారు కవిత. దీంతో అర్ధరాత్రి హైడ్రామా నడుమ కవితతో పాటు ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అలాగే మహిళా పోలీసులపై దాడులు చేసిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని ఖమ్మం ఏసీపీ తెలిపారు.


# వంటగ్యాస్ ఆందోళన... ప్రధాని మోదీ కీలక సమీక్ష



వంటగ్యాస్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వంటగ్యాస్‌ను బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో 10 శాతం మేర ఉత్పత్తిని పెంచాలని ఇంధన ఉత్పత్తి కంపెనీలకు ఆదేశాలు జారీ చేసింది. ఇంధన ఉత్పత్తిపై ఆందోళనలు రేకెత్తుతున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక భేటీ నిర్వహించారు.విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరితో ఉన్నతస్థాయి చర్చలు జరిపారు. ఎల్పీజీ నిల్వలు, సరఫరాపై సమీక్ష జరిపారు.కాగా ఐవోసీ, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో కేంద్ర ప్రభుత్వం ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. కమర్షియల్ ఎల్పీజీ వాస్తవ అవసరాలను గ్యాస్ కంపెనీలు అందుకోవాల్సిందేనని ఇంధన కంపెనీలకు స్పష్టం చేసింది. ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో కొంత సంక్షోభం వాస్తవమే కానీ పెట్రోలియం ఉత్పత్తుల ప్రస్తుతానికి ఇబ్బంది లేదని కేంద్రం తెలిపింది. పశ్చిమాసియాలో యుద్ధానికి ముందు తరహాలోనే భారత రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని అన్నారు. దేశానికి వచ్చే 70 శాతం ఉత్పత్తులు హోర్ముజ్ జలసంధి నుంచి కాకుండా ఇతర మార్గాల్లో వస్తున్నట్లు కేంద్రం తెలిపింది.

# ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌కు ట్రంప్ వార్నింగ్

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తారస్థాయికి చేరాయి. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా ఎంపికైన మొజ్తబా ఖమేనీని లక్ష్యంగా చేసుకుని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. "అతను ప్రశాంతంగా జీవించగలడని నేను అనుకోవడం లేదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు.ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మృతి తర్వాత ఆయన కుమారుడైన 56 ఏళ్ల మొజ్తబా ఖమేనీని కొత్త అధినేతగా ఎన్నుకున్నారు. ఈ నిర్ణయంపై ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఇరాన్ ఈ నాయకుడిని ఎన్నుకోవడంపై నేను సంతోషంగా లేను. అతను ప్రశాంతంగా బతకలేడు" అని స్పష్టం చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ నియామక ప్రక్రియలో వెనెజువెలా తరహాలోనే తన ప్రమేయం కలిగి ఉండాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు.అంతేకాదు, ఖమేనీ విధానాలు గత పాలకుల మాదిరే కొనసాగితే ఐదేళ్లలో మరో యుద్ధం తప్పదని ట్రంప్ హెచ్చరించారు. "ఆ పదవిలో కొనసాగాలంటే అతను మా అనుమతి తీసుకోవాలి. లేకపోతే ఎక్కువ కాలం ఉండలేడు" అని ఓ ఇంటర్వ్యూలో ట్రంప్ వ్యాఖ్యానించారు.



# ట్రంప్, నెతన్యాహు దురహంకారం–మోడీ మౌనం.

(మొదటి పేజీ తరువాయి)

వచ్చి వెనక్కు వెళ్తున్న ఇరాన్ నౌకపై అమెరికా దాడి చేసి 100 మంది సైనికులను శ్రీలంక సముద్ర జలాల్లో హత్యగావించింది. ఇప్పటికే సుమారు 1300 మందికి పైగా ఇరాన్ పౌరులు ప్రాణాలు కోల్పోగా, వేల సంఖ్యలో గాయలపాలయ్యారు. కోట్ల విలువైన ఆస్తులు ధ్వంసమైపోతున్నాయి. ఈ దాడులు సెప్టెంబర్ వరకు కొనసాగుతాయని ట్రంప్, ఇరాన్ కొత్త నేతలనందరిని మట్టుపెడతామని నెతన్యాహు యుద్ధోన్మాదంతో ప్రకటనలు చేస్తున్నారు. ఆధునిక చరిత్రలో గత ఫిబ్రవరి నెల అత్యంత విషాదకరమైంది. 3వ తేదీ తెల్లవారుజామున అమెరికా సైన్యం వెనిజులా అధ్యక్ష భవనంలోకి జొరబడి నిద్రిస్తున్న ఆ దేశ అధ్యక్షుడిని భార్యతో సహా కిడ్నాప్ చేసి, బంధించింది. 28 తెల్లవారుజామున 80 సంవత్సరాలకు పైబడిన ఇరాన్ సుప్రీం నేతతో పాటు ఆయన కుటుంబ సభ్యులను హత్య చేసింది. ఈ రెండు సంఘటనల మధ్యలో ఇజ్రాయిల్ ఇరాన్‌పై 12 రోజులు యుద్ధం చేసింది. ఆ యుద్ధాన్ని ఇరాన్ ప్రతిఘటించడంతో అమెరికా రంగ ప్రవేశం చేసి బాంబుల వర్షం కురిపించి యుద్ధాన్ని ముగించినట్లు ప్రకటించింది. ఒమెన్ మధ్యవర్తిత్వంతో ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న చర్చలు పరిష్కారం దిశగా సాగుతున్నాయని సామ్రాజ్యవాద మీడియా ద్వారా ప్రపంచాన్ని, ముఖ్యంగా ఇరాన్ ప్రజలను నమ్మించి ట్రంప్, నెతన్యాహు దొంగ దెబ్బ తీశారు. వెనిజులా, ఇజ్రాయిల్ ఆయిల్ వనరులను కొల్లగొట్టి ప్రపంచ ఆధిపత్యాన్ని సాధించాలని అమెరికా, పాలస్తీనాలో సాగిస్తున్న జాత్యహంకార ఉన్మాదాన్ని ప్రపంచమంతటికి విస్తరింప చేసేందుకు ఇజ్రాయిల్ ఈ దాడులకు తెగబడ్డాయి. ఇరాన్‌పై ట్రంప్ చేస్తున్న దాడులను అత్యధిక మంది అమెరికన్లు వ్యతిరేకిస్తున్నారు. సి.ఎన్.ఎన్ పోల్, రాయిటర్స్/ఇప్సోస్, ది వాషింగ్టన్ పోస్ట్ నిర్వహించిన పోల్‌లో 60 శాతం మంది ట్రంప్ చర్యను వ్యతిరేకించారు. ట్రంప్‌నకు తప్పుడు ప్రాధాన్యతలు ఉన్నాయని 68 శాతం మంది అమెరికన్లు అంటున్నారు. డెమోక్రాట్లతో పాటు రిపబ్లికన్లు వ్యతిరేకిస్తున్నారు.మన కేంద్ర ప్రభుత్వం మాత్రం మౌనం పాటిస్తున్నది. వెనిజులా, ఇరాన్ మన దేశానికి చిరకాల మిత్రదేశాలు, మనకు అవసరమైన ముడి చమురులో అత్యధికం ఈ దేశాల నుండే సరఫరా అవుతుంది. అలాంటి దేశాలపై జరుగుతున్న ఈ క్రూర దాడులను కనీసం ఖండించలేకపోవడానికిడఅమెరికా, ఇజ్రాయిల్ నేతలతో దేశ పాలకులకు వున్న కార్పొరేట్ అనుకూల, మతతత్వ అనుబంధం ప్రధాన కారణం.

ఆర్థిక సంక్షోభంలో అమెరికా

ట్రంప్ అధికారంలోకి వచ్చే నాటికి అమెరికా ఆర్థిక సంక్షోభంలో వుంది. 2021లో 6.2 శాతం వున్న ఆర్థికాభివృద్ధి 2025లో 2 శాతానికి చేరుకోవడం కష్టంగా మారింది. ఇదే కాలంలో పారిశ్రామిక ఉత్పత్తి 4.4 శాతం నుండి 0.3 శాతానికి పడిపోయింది. అభివృద్ధి లేకపోవడంతో ఆ దేశం అప్పుల్లో కూరుకుపోయింది. 2020లో 593 బిలియన్ డాలర్లుగా వున్న లోటు 2024 నాటికి 1,185 బిలియన్ డాలర్లకు పెరిగింది. ప్రపంచంలో అతి పెద్ద రుణగ్రస్త దేశంగా మారింది. ఈ సంక్షోభం నుండి బయటపడడానికి తన సైనిక బలగం, డాలర్ పెత్తనాన్ని ప్రపంచంపై రుద్దుతోంది. అయితే ఇటీవల అనేక దేశాలు అమెరికాను పక్కనబెట్టి తమ మధ్య వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడంతో పాటు, ఉమ్మడి కరెన్సీని సృష్టించుకుంటుండంతో బెంబేలెత్తి పోయింది. షాంఘై కూటమిలోని సభ్య దేశాల ఐక్యతను సహించలేక పోతోంది. సుంకాల పెంపు, ఆర్థిక ఆంక్షలను విధించడంతో పాటు ప్రపంచ న్యాయ సూత్రాలను, ఐక్యరాజ్యసమితిని బేఖాతరు చేస్తోంది. తానే సృష్టించుకున్న డబ్ల్యుటివో ను బహిష్కరించింది.

దేశాల దురాక్రమణకు సిద్ధమవుతున్న అమెరికా

నాడు హిట్లర్ లాగే నేడు ట్రంపు సామ్రాజ్యవాద దురాక్రమణకు సిద్ధమయ్యాడు. ఇరాన్, లెబనాన్, వెనిజులా, క్యూబా, మెక్సికో, నికరాగువా, పనామా, కొలంబియా, కెనడా, గ్రీన్‌లాండ్ ఇలా 11 దేశాలపై యుద్ధానికి కాలు దువ్వుతున్నాడు. ఇప్పటికే పాలస్తీనాలో గాజాను సర్వనాశనం చేసి, వేలాది చిన్నారుల, ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటున్న జాత్యహంకారి నెతన్యాహును తోడు చేసుకుని ఇరాన్‌పై విరుచుకుపడుతున్నాడు. గత మూడున్నర దశాబ్దాలుగా పశ్చిమాసియా దేశాల మధ్య చిచ్చు రగిల్చి లాభపడిన అమెరికా నేడు ప్రత్యక్షంగా ఆయా దేశాల్లో జొరబడాలని చూస్తున్నది. మొదట ఇరాన్–ఇరాక్ మధ్య ఆ తర్వాత ఇరాక్–కువైట్ ల మధ్య ఘర్షణలను సృష్టించింది. ఇరాక్‌లో జీవ రసాయన ఆయుధాలు వున్నాయంటూ ఆ దేశ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్‌ను ఉరితీసింది. ఇప్పుడు ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు వున్నాయని యుద్ధం చేస్తున్నది.

బిజెపి కేంద్ర ప్రభుత్వ వైఖరి

ట్రంప్, నెతన్యాహు లను ఆయా దేశాల ప్రజలు ఈసడించుకుంటున్నా, న్యాయస్థానాలు తీర్పులు ఇస్తున్నా మన కేంద్ర ప్రభుత్వం మాత్రం నిస్సిగ్గుగా వారిని బలపరుస్తున్నది. 'ఆపరేషన్ సిందూర్' మొదలు సుంకాల వరకు అనేక రకాలుగా మన దేశాన్ని అగౌరపరుస్తూ ట్రంప్ చేస్తున్న ప్రకటనలను, విధానాలను ప్రధాని మోడీ ప్రతిఘటించకపోగా లొంగిపోయి గులాంగిరి చేస్తున్నారు. 'మై డియర్ ఫ్రెండ్' అంటూ ట్రంప్ కౌగిలిలో గతంలో పులకరించిపోయారు. తాజాగా ఇజ్రాయిల్‌ను ఫాదర్ లాండ్ అంటూ నెతన్యాహును ఆలింగనం చేసుకుని మురిసిపోతున్నారు. సార్వభౌమత్వ దేశాలపై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దురాగతాలకు పరోక్షంగా బలపరుస్తున్నారు. ట్రంప్ ఒత్తిడికి తలొగ్గి మన దేశానికి చిరకాలంగా మిత్ర దేశంగా వున్న రష్యా నుండి చమురును కొనుగోలు చేయడం నిలిపివేశారు. ఇంత కాలం మన దేశానికి అవసరమైన చమురులో 20 శాతానికి పైగా ఇరాన్ నుండి ఏ ఆటంకం లేకుండా సరఫరా అవుతుంది. అలాంటి దేశంపై జరుగుతున్న నరమేధాన్ని మన దేశం ఖండించకపోవడం అన్యాయం. రష్యా నుండి చమురు దిగుమతికి సైతం అమెరికా అధ్యక్షుడు అనుమతించినట్టుగా వార్తలు రావడం సార్వభౌమత్వ దేశానికి సిగ్గుచేటు. రాష్ట్రంలోని టిడిపి, వైసిపి పార్టీలు కూడా మౌనం పాటిస్తున్నాయి. అమెరికాను చూసి కేంద్రం, కేంద్రాన్ని చూసి మన రాష్ట్ర పాలక, ప్రతిపక్ష పార్టీలు భయపడి విధానాలను, కనీస నైతికతను గాలికి వొదలేస్తున్నాయి.ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న నరమేధాన్ని మతోన్మాదంతో ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ సంస్థలు వివిధ మాధ్యమాల ద్వారా బలపరుస్తున్నాయి. ఈ యుద్ధం కొనసాగితే దేశంలో చమురు నిల్వలు తగ్గిపోయి, ధరలు భారీగా పెరుగుతాయి. అమెరికా–ఇజ్రాయిల్ గెలిస్తే తమ ఇష్టారీతిన చమురు అమ్మకాలతో పాటు మరిన్ని దేశాలపై తెగబడతాయి. సార్వభౌమత్వ దేశాధినేతలను కిడ్నాప్, హత్యలు చేయడాన్ని అంగీకరిస్తే రేపు అదే పరిస్థితి మన దేశానికి రాదనే గ్యారంటీ ఏమిటీ? ఇవేవీ ఆర్ఎస్ఎస్ సంస్థలకు పట్టడంలేదు. ఇరాన్ ప్రజల మతాన్ని మాత్రమే చూసి అక్కడ జరుగుతున్న నరమేధాన్ని బలపరచడం మానవత్వం అనిపించుకోదు. గతంలో బ్రిటన్ సామ్రాజ్యవాదానికి లొంగిపోయి, నేడు అమెరికా సామ్రాజ్యవాదం ముందు సాగిలపడుతున్న ఈ శక్తులను ప్రజలు తీవ్రంగా నిరసించాలి. సామ్రాజ్యవాదం, మతతత్వాల అంతిమ లక్ష్యం నరమేధం, కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేయడమనేని మరోసారి ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.


నాటి సామ్రాజ్యవాద వ్యతిరేక వారసత్వంతో నేడు అమెరికా– ఇజ్రాయిల్ దురాక్రమణను వ్యతిరేకించాలి. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న అమెరికా లొంగుబాటును నిరసించాలి.

# ధర్మసాగర్‌లో అక్రమ లే అవుట్‌ల దందా అధికారుల నిర్లక్ష్యమా..?

మన దునియా,హనుమకొండ జిల్లా,ధర్మసాగర్:మార్చి10

హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ వెంచర్ల యజమానులు గ్రామస్తులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామానికి చెందిన పంచాయతీ భూములు, వ్యవసాయ భూములను అనుమతులు లేకుండా వెంచర్లుగా మార్చి ప్లాట్లు విక్రయిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు.ఈ అక్రమాలపై ప్రశ్నించిన గ్రామస్తులను బెదిరింపులకు గురి చేస్తూ, తమ ప్రభావాన్ని చూపిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు పలుమార్లు ఫిర్యాదులు అందుకున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అక్రమ వెంచర్లపై వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.ధర్మసాగర్ మండలంలో అక్రమ లే అవుట్‌ల దందా రోజురోజుకు పెరుగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.వ్యవసాయ భూములను రహస్యంగా ప్లాట్లుగా విభజించి, అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేసి అమాయక ప్రజలకు అమ్ముతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.నియమాల ప్రకారం వ్యవసాయ భూమిని నివాస భూమిగా మార్చాలంటే సంబంధిత అధికారుల అనుమతులు అవసరం. అయితే కొందరు దళారులు మరియు వెంచర్ యజమానులు ఈ నియమాలను పట్టించుకోకుండా వ్యవసాయ భూములను చిన్న చిన్న ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.రిజిస్ట్రేషన్ మాత్రం వ్యవసాయ భూమిగా జరుగుతుండగా, కొనుగోలుదారులకు మాత్రం "లే అవుట్ ప్లాట్" పేరుతో విక్రయిస్తున్నారని సమాచారం. దీంతో ప్లాట్ కొనుగోలు చేసిన ప్రజలు భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతోంది.ఈ అక్రమ వ్యవహారాలపై అధికారులు కళ్లెదుటే జరుగుతున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. సంబంధిత రెవెన్యూ, పంచాయతీ, టౌన్ ప్లానింగ్ అధికారులు తక్షణమే స్పందించి అక్రమ లే అవుట్‌లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యమే ఈ అక్రమ దందాకు కారణమా..? లేక మరేదైనా కారణాలున్నాయా..? అన్నది ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

ధర్మసాగర్ మండలంలో తాసిల్దార్ ఆఫీస్ లో అక్రమ బాగోతం మరో సంచికలో...?



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
మార్చ్ | బుధవారం | 11 | 2026



# నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షున్ని ఎన్నిక





## నాయి బ్రాహ్మణులు సమస్యల పరిష్కారం కోసం సంఘటితం కావాలి

**ములుగు జిల్లా మార్చి 10 మన దునియా**

తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘం మంగపేట మండలం మహాసభ కొత్తపల్లి సునీల్ అధ్యక్షతన స్థానిక శివాలయం లో జరిగినది ఇట్టి సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరైన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు జంపాల రవీందర్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్న సందర్భంలో సంఘటితం కావలసిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు అలాగే కార్పొరేట్ అధిపతులు క్షవరవృత్తిపై దాడి చేస్తున్నారు కనుక వృత్తిపై పూర్తి హక్కులు కలిగి ఉండడానికి అలాగే దేవాలయాలు జాతరలో కూడా అన్యాయం జరుగుతుంది అన్నారు గ్రామీణ ప్రాంతాలలో కూడా శుభ అశుభ కార్యక్రమాలలో సరియైన విధానాలు లేకపోవడం మూలాన కూడా అనేకమైన ఇబ్బందులు జరుగుచున్నవి అన్నారు కనుక నాయి బ్రాహ్మణ వృత్తిదారులు ఉద్యోగులు వ్యాపారస్తులు రాజకీయ రంగాలలో ఉన్నవారు సైతం ఐక్యం అయి ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది అధ్యక్షులుగా ఎనగందుల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గా ముక్కెర నరేష్ ఈ సమావేశంలో పాల్గొన్నవారు సంఘం జిల్లా అధ్యక్షులు జంపాల సత్యనారాయణ చిక్కుల్ల వెంకటేష్ ఓదెల శ్రీనివాస్ ఎనగందుల శ్రీనివాస్ దాగం సత్యం కొత్తపెల్లి లింగయ్య కోడెపాక యాదగిరి ముత్యాల యాదగిరి కొట్నాల కుమార్ ముక్కెర లక్ష్మయ్య కొత్తపెల్లి సురేష్ సంతోష్ దాగం నారాయణ శ్యామ్ దామరకుంట రవి కొత్తపెల్లి రవి ప్రవీణ్ మురళి సంతోష్ మొగులుట్ల సత్యనారాయణ శ్రీనివాస్ నాయి బ్రాహ్మణులు సమస్యల పరిష్కారం కోసం సంఘటితం కావాలి ఈరోజు తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘం మంగపేట మండలం మహాసభ కొత్తపల్లి సునీల్ అధ్యక్షతన స్థానిక శివాలయం లో జరిగినది ఇట్టి సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరైన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు జంపాల రవీందర్ గారు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్న సందర్భంలో సంఘటితం కావలసిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు అలాగే కార్పొరేట్ అధిపతులు క్షవరవృత్తిపై దాడి చేస్తున్నారు కనుక వృత్తిపై పూర్తి హక్కులు కలిగి ఉండడానికి అలాగే దేవాలయాలు జాతరలో కూడా అన్యాయం జరుగుతుంది అన్నారు గ్రామీణ ప్రాంతాలలో కూడా శుభ అశుభ కార్యక్రమాలలో సరియైన విధానాలు లేకపోవడం మూలాన కూడా అనేకమైన ఇబ్బందులు జరుగుచున్నవి అన్నారు కనుక నాయి బ్రాహ్మణ వృత్తిదారులు ఉద్యోగులు వ్యాపారస్తులు రాజకీయ రంగాలలో ఉన్నవారు సైతం ఐక్యం అయి ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది అధ్యక్షులుగా ఎనగందుల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గా ముక్కెర నరేష్ ఈ సమావేశంలో పాల్గొన్నవారు సంఘం జిల్లా అధ్యక్షులు జంపాల సత్యనారాయణ చిక్కుల్ల వెంకటేష్ ఓదెల శ్రీనివాస్ ఎనగందుల శ్రీనివాస్ దాగం సత్యం కొత్తపెల్లి లింగయ్య, కోడెపాక యాదగిరి ముత్యాల యాదగిరి కొట్నాల కుమార్ ముక్కెర లక్ష్మయ్య కొత్తపెల్లి సురేష్ సంతోష్ దాగం నారాయణ శ్యామ్ దామరకుంట రవి కొత్తపెల్లి రవి ప్రవీణ్ మురళి సంతోష్ మొగులుట్ల సత్యనారాయణ శ్రీనివాస్ రాజశేఖర్ కొట్నాల హరికృష్ణ సొన్నాయిల పురుషోత్తం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం ఎటు పోతోంది? "బుక్కెడు బువ్వ" కోసం జైలు శిక్షా?

**అన్నం పెడితే పుణ్యమే అని శాస్త్రం చెపుతుంది....**

**అపరిచితులు రాకుండా మార్గలు లేవా...? శుభ కార్యంతో విజిటింగ్ పాస్ ఇవ్వండి**

**ఆకలితో ఉన్న పేదలను అవమానిస్తే... సామాజిక వివక్ష**

**మన దునియా,మహబూబాబాద్ జిల్లా:మార్చి10**

మహబూబాబాద్ జిల్లాలోని పలు ఫంక్షన్ హాల్స్‌లో వెలుస్తున్న ఈ బోర్డులు చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది. సెక్షన్ 441 ప్రకారం 3 నెలల జైలు, రూ. 5,000 జరిమానా అంటూ హెచ్చరిస్తున్న ఫంక్షన్ హాల్ యాజమాన్యాలు ఒక్కసారి ఆలోచించండి...

అసలు సమస్య ఏమిటి? ఆకలి పోరాటం

కోట్లు కూడబెట్టుకోవడానికి కాదు, కేవలం కడుపు నింపుకోవడానికి వచ్చే నిరుపేదలు, అనాథలే మీ లక్ష్యమా?, వెనుకబడిన జిల్లాలలో రెక్కాడితే గానీ డొక్కాడని ప్రజలపై ఇలాంటి చట్టపరమైన బెదిరింపులు ఏ మేరకు సమంజసం?

అధికారులకు, న్యాయవాదులకు విన్నపం

ఆన్లైన్ మోసాలు, అక్రమ ఆస్తుల సంపాదన వంటి పెద్ద పెద్ద నేరాల జోలికి వెళ్లలేని చట్టం, ఒక పూట తిండి కోసం వచ్చే పేదవాడిపై ఇంత కఠినంగా ఉండాలా?పోలీస్ అధికారులు, న్యాయ కోవిధులు భయం సృష్టించే ఇలాంటి బోర్డులను తొలగించేలా చర్యలు తీసుకోండి. అభాగ్యులకు అండగా నిలిచి, చట్టాన్ని కేవలం భయపెట్టే ఆయుధంగా కాకుండా, మానవత్వంతో అమలు చేసేలా చూడండి.

పరిష్కార మార్గం లేవా...

ఏదైనా శుభ కార్యక్రమానికి ఎవరైన వస్తే గౌరవంగా పక్కన కూర్చోబెట్టి భోజనం పెట్టే సంస్కృతి మనది. ఒకవేళ ఇబ్బంది అనిపిస్తే, వృధా అయ్యే ఆహారాన్ని దగ్గరలోని అనాథాశ్రమాలకు లేదా పేదలకు పంపిణీ చేసే వ్యవస్థను ఏర్పాటు చేయండి. అంతేకానీ, జైలు పాలవుతారని భయపెట్టకండి."ఆకలికి కులం లేదు, మతం లేదు.. కానీ ఆకలి తీర్చే గుణం మనిషికి ఉండాలి!" విందు వినోదం కార్యక్రమంలోకి రాకుండా చిన్న సందర్శన పాస్ లు కార్యక్రమం నిర్వహిస్తున్న వారు అతిధులకు పంపిణి చేస్తే సరిపోతుంది. అప్పుడు అపరిచితులు రాకుండా ఉంటారు.

సెక్షన్ 441 అంటే ఏమిటి...?

భారత శిక్షాస్మృతి ప్రకారం,ఒక వ్యక్తి మరొకరి అనుమతి లేకుండా వారి ఆస్తిలోకి (ఇల్లు, స్థలం లేదా భవనం) కింది ఉద్దేశాలతో ప్రవేశిస్తే అది నేరం... అక్కడ ఉన్న వారిని భయపెట్టడానికి వారిని అవమానించడానికి వారికి అసౌకర్యం లేదా ఇబ్బంది కలిగించడానికి ఏదైనా నేరం చేయడానికి వస్తే అది నేరం. ఆ నేరం శిక్ష ఏమిటి? (సెక్షన్ 447) సెక్షన్ 441 కింద నేరం రుజువైతే, దానికి శిక్షను సెక్షన్ 447 కింద 3 నెలల వరకు జైలు శిక్షతో పాటు గరిష్టంగా కే00 వరకు (కానీ బోర్డు మీద కే,000 అని ఉంది, ఇది చట్టబద్ధంగా తప్పు కావచ్చు లేదా కొత్త సవరణలను ఉద్దేశించి ఉండవచ్చు.ఒక వ్యక్తి కేవలం ఆకలితో భోజనం చేయడానికి వెళ్తే, అది అవతలి వ్యక్తిని భయపెట్టడానికో లేదా అవమానించడానికో చేసినట్లు చట్టబద్ధంగా నిరూపించడం కష్టం. క్రిమినల్ ట్రెస్పాస్‌లో 'దురుద్దేశం' ఆకలి నేరం కాదు. సాధారణంగా అనుమతి లేకుండా లోపలికి వస్తే అది 'సివిల్ ట్రెస్పాస్' అవుతుంది. కానీ పైన చెప్పిన నాలుగు ఉద్దేశాలు ఉంటేనే అది 'క్రిమినల్' నేరం అవుతుంది. కాగా ఒక ఫంక్షన్ హాల్ యాజమాన్యం బహిరంగంగా ఇలాంటి బోర్డులు పెట్టడం వల్ల పేద ప్రజలను నేరస్తులుగా చిత్రించినట్లు అవుతుంది. ఇది సామాజిక వివక్ష అయి తీవ్రమైన చర్చకు దారితీస్తోంది. చట్టం ఉన్న మాట వాస్తవమే అయినా, దానిని ఆకలితో ఉన్న పేదలపై ప్రయోగించడం అనేది నైతికత కాదు. ఇలాంటి బోర్డులు ప్రజల మధ్య అంతరాలను పెంచుతాయి.




## జన్నారం మండల పెరిక సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక!!

**జన్నారం,మార్చ్ 10,(మన దునియా ప్రతినిధి శరత్)**



జన్నారం మండల కేంద్రంలో నేడు నిర్వహించిన పెరిక సంఘం సర్వసభ్య సమావేశంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కుల బాంధవ్యాలను బలోపేతం చేయడం మరియు సంఘం అభివృద్ధి లక్ష్యంగా ఈ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్లు ప్రతినిధులు తెలిపారు.గౌరవ అధ్యక్షులుగా ఎంబడి సత్యం,అధ్యక్షులుగా కానుగంటి శివలింగు,ప్రధాన కార్యదర్శిగా గూడ అశోక్,కోశాధికారిగా పంచెర్పుల మహేష్,ఉపాధ్యక్షులుగా పేరం శ్రీనివాస్,మెంగని వెంకటేష్,బెడద గోపాల్,మల్యాల మహేష్,సీదర్ల రమేష్,జాయింట్ సెక్రటరీగా కానుగంటి దేవయ్య,జాయింట్ క్యాషియర్లుగా బొలిశెట్టి భూమయ్య,పేరం మహేందర్,ప్రచార కార్యదర్శిగా మెంద సురేష్,కార్యవర్గ సభ్యులుగా కంటెం తిరుపతి,అచ్చె వెంకన్న,కోన శ్రీనివాస్,ఆకుల జనార్ధన్,ఎల్తపు సుభాష్,అల్లం నరేష్‌లు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కానుగంటి శివలింగు మాట్లాడుతూ..తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.అందరినీ సమన్వయం చేసుకుంటూ సంఘం అభివృద్ధికి,పేద విద్యార్థుల ఉన్నతికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పెరిక కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నూతన కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలియజేశారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు


**మన దునియా (ప్రతినిధి శరత్):మార్చ్ 10**



సమాజ అభివృద్ధిలో మహిళలు పోషిస్తున్న పాత్ర వెలకట్టలేనిదని, మహిళా సాధికారతతోనే దేశ వికాసం సాధ్యమని నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ కార్పొరేట్ వింగ్ స్టేట్ వైస్ చైర్మన్ కానిగంటి లక్ష్మణ్ వర్మ అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జగిత్యాల పట్టణంలోని వంజరి సంఘ భవనంలో కమిషన్ ఆధ్వర్యంలో భారీ మహిళా చైతన్య సదస్సు మరియు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కానిగంటి లక్ష్మణ్ వర్మ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో స్వయం శక్తితో ఎదగాలని, వారి హక్కులకు భంగం కలిగినప్పుడు కమిషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సామాజిక న్యాయం చేకూర్చడంలో మహిళల భాగస్వామ్యం పెరగాలని ఆకాంక్షించారు.వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన మహిళా సోదరీమణులను గుర్తించి సన్మానించడం తమ కమిషన్ గర్వంగా భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకలకు రాష్ట్ర స్థాయి నుండి ముఖ్య అతిథులుగా కమిషన్ రాష్ట్ర చైర్మన్ రహీమ్, రాష్ట్ర కార్యదర్శి గౌస్ చిస్తీ, మరియు రాష్ట్ర ఆ ర్టి ఐ అధ్యక్షుడు అశోక్ కుమార్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. లక్ష్మణ్ వర్మ ఆధ్వర్యంలో జగిత్యాలలో ఇంతటి భారీ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, జనరల్ సెక్రటరీ (సంగారెడ్డి) మొయినుద్దీన్ ఖురేషి, రాష్ట్ర కమిటీ సభ్యులు దివ్య, మరియు ఆశ పాల్గొని మహిళా సాధికారతపై దిశానిర్దేశం చేశారు. గౌరవ అతిథులుగా స్థానిక వార్డు కౌన్సిలర్ కొండ అరుణ లక్ష్మణ్, ఆయుర్వేద డిస్ట్రిబ్యూటర్ బడంగు వాణి శంకర్, మరియు ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ తిరుపతి ఆగుడ హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణించిన పలువురు మహిళలకు అతిథుల చేతుల మీదుగా "అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కారాలను" అందజేసి ఘనంగా సన్మానించారు. మరియు వివిధ జిల్లాల నలుమూలల నుండి వచ్చిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రేణు దేశాయ్‌పై అసభ్యకర కామెంట్లు.. సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేసిన నటి

**మన దునియా,హైదరాబాద్: మార్చి10**



రేణు దేశాయ్‌పై అసభ్యకర కామెంట్లు.. సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేసిన నటి తనపై సోషల్ మీడియాలో వస్తున్న అసభ్యకర కామెంట్లపై నటి రేణు దేశాయ్ సీరియస్‌గా స్పందించారు. వ్యక్తిగతంగా దూషిస్తూ కొంతమంది నెటిజన్లు హద్దులు దాటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో నాలుగు సోషల్ మీడియా అకౌంట్లపై ఆధారాలతో సహా తీసుకొని సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. కామెంట్ల స్క్రీన్‌షాట్లు, లింకులు సహా వివరాలను పోలీసులకు అందజేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టే అవకాశం ఉంది.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## చల్లటి కబురు...ఈ నెల 16 నుంచి వర్షాలు

**మన దునియా,హైదరాబాద్: మార్చి10**



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చల్లటి కబురు అందింది. తెలంగాణ రాష్ట్రంలో ఎండలు దంచికొడుతోన్న ఈ తరుణంలో అకాల వర్షాలు పడతాయని వాతావరణ శాఖ నిపుణులు అంచనా వేస్తున్నారు.ఈ నెల 16వ తేదీ నుంచి 23వ తేదీ వరకు దాదాపు వారం రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలో అకాల వర్షాలు కురిసే ప్రమాదం ఉన్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఉరుములతో కూడిన వడగళ్ల వర్షం పడే ప్రమాదం కూడా ఉన్నట్లు తెలిపారు వాతావరణ శాఖ నిపుణులు. రంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్, అదిలాబాద్, నల్గొండ లాంటి జిల్లాల్లో కొన్నిచోట్ల వడగండ్ల వర్షాలు పడే ప్రమాదం ఉంచి ఉన్నట్లు స్పష్టం చేశారు.ఈ నెల చివరి దాకా ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతాయని కూడా తెలిపారు. ముఖ్యంగా ఏప్రిల్ మాసంలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కావచ్చు అని స్పష్టం చేశారు. మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 15వ తేదీ వరకు పొడి వాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ప్రస్తుతం పగటి ఉష్ణోగ్రతలు 33 డిగ్రీల నుంచి 40 డిగ్రీల మధ్య నమోదు అవుతున్నాయి. మధ్యాహ్నం అయింది అంటే చాలు.. విపరీతంగా ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. బయట కాలు పెట్టలేని పరిస్థితి నెలకొంటోంది. ఇంకా రాత్రి తీవ్రమైన ఉక్కపోతతో జనాలు అల్లాడుతున్నారు.

## భార్యను గౌరవించని వ్యక్తి.. మహిళలను గౌరవిస్తాడా?: విజయ్‌పై సొంత పార్టీ నేత ప్రశ్న

**నటుడు విజయ్‌కు సొంత పార్టీ నుంచే ఎదురుదెబ్బ**
**విడాకులపై చేసిన వ్యాఖ్యలపై మహిళా నేత రంజన ఆగ్రహం**
**భార్యకే గౌరవం ఇవ్వని వ్యక్తి ఇతరులను ఎలా గౌరవిస్తారని ప్రశ్న**
**నటి త్రిషతో కలిసి వేడుకకు వెళ్లడంపైనా విమర్శలు**

**మన దునియా,తమిళనాడు: మార్చి 10**



రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కజగం (టీవీకే) అధినేత విజయ్‌కు సొంత పార్టీ నుంచే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల మహిళా దినోత్సవం నాడు తన వ్యక్తిగత జీవితం, విడాకుల వ్యవహారంపై ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి దారితీశాయి. విజయ్ వైఖరిని ఆయన పార్టీ మహిళా విభాగం నేత రంజన నాచియార్ తీవ్రంగా తప్పుబట్టారు.ఏఎన్ఐ వార్తా సంస్థతో రంజన మాట్లాడుతూ విజయ్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. "సొంత భార్యకు గౌరవం ఇవ్వని వ్యక్తి, ఇతర మహిళలను గౌరవిస్తారని ఎలా నమ్మాలి?" అని ఆమె సూటిగా ప్రశ్నించారు. 20 ఏళ్లుగా కాపురం చేసి, ఇద్దరు పిల్లలకు తల్లయిన భార్య గురించి 'అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేని విషయం' అన్నట్లుగా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. ముఖ్యమంత్రి కావాలని ఆశించే వ్యక్తి సమాజానికి ఆదర్శంగా నిలవాలని, ఇలాంటి వ్యాఖ్యలు యువతకు తప్పుడు సంకేతాలు పంపుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.అంతేకాకుండా, విడాకుల కేసు నడుస్తున్న సమయంలో నటి త్రిషతో కలిసి విజయ్ ఒక వివాహ వేడుకకు హాజరుకావడాన్ని కూడా ఆమె విమర్శించారు. రాజకీయాల కంటే కుటుంబానికి ఇచ్చే గౌరవమే ముఖ్యమని,ఆయన చర్యలు యువతకు తప్పుడు సంకేతాలు ఇస్తాయని పేర్కొన్నారు.

## వావి వరసలు మర్చిపోతున్న యువత,సొంత చెల్లిని కూడా ప్రేమిస్తున్నానని వేధిస్తున్న కామాంధుడు


**మన దునియా,పల్నాడు జిల్లా నరసరావుపేట:మార్చి10**



ఈ మధ్యకాలంలో యువత చెడు వ్యసనాలకు బానిసలై ఇస్తాను సారంగా వ్యవహరిస్తున్న తీరు సంచరను రేకెత్తిస్తుంది.తాజాగా పల్నాడు జిల్లా నరసరావుపేట లో జరిగిన ఘటన సంచలనంగా మారింది. సొంత పెద్దమ్మ కొడుకు అయిన అన్న ఆడబిడ్డకు అండగా నిలవాల్సిన అన్నయ్య కామాంధుడిగా మారి సొంత చెల్లి అని మమకారాన్ని మరిచి ప్రేమిస్తున్నానని వెంటపడుతూ వేధిస్తున్నాడు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో జరిగిన దారుణ ఘటన ఇది. ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని నీ గుంటూరు జిల్లా కాకుమాను మండలం భల్లుఖనూడి పాలెం గ్రామానికి చెందిన యువతిని సొంత పెద్దమ్మ కొడుకే కామాంధుడిగా మారి చెల్లికి రక్షణగా ఉండాల్సిన అన్నయ్య ప్రేమిస్తున్నానని వెంటపడితే అన్నయ్య ఇది సబబు కాదని హెచ్చరించిన చెల్లిని ఈ రోజుల్లో వావి వరుసలు ఎక్కడున్నాయంటూ తనను ప్రేమించాలంటూ వేధిస్తున్నాడు. నిన్న నరసరావుపేట లోని ఆర్టీసీ బస్టాండ్ లో బస్సు ఎక్కుతున్న యువతిని తనతో రావాలని చెయ్యి పట్టుకొని మరీ వేధించిన రత్నరాజ్ అనే మానవ మృగం పై విద్యార్థిని తల్లిదండ్రులు నరసరావుపేట లోని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించిన నరసరావుపేట వన్ టౌన్ పోలీసులు. మానవ మృగంపై పోలీసు అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకొని కఠిన శిక్షలు అమలు అయ్యేలాగా చర్యలు చేపట్టాలని స్థానిక మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రేమలో మోసం యువతి ఆత్మహత్య

**మన దునియా,యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ:మార్చి 10**



ఓ యువతిని ప్రేమించి మోసం చేసిన ఘటన విషాదానికి దారితీసింది. మనస్తాపం చెందిన యువతి ఉరేసుకుని ఆత్మహలిత్య చేసుకుంది. ఈ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఎం.తుర్కపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారండ ఎం.తుర్కపల్లికి చెందిన ముంత మమత (25), మొగిలిపాక గ్రామానికి చెందిన మర్ల మత్స్యగిరి కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఈ క్రమంలో ఇద్దరూ ఎంతో సన్నిహితంగా మెలిగారు.అయితే ఇటీవల పెళ్లి చేసుకుందామని మమత కోరగాడ మత్స్యగిరి నిరాకరించినట్లు తెలుస్తోంది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన మమత ఆత్మహలిత్యకు పాల్పడినట్లు సమాచారం.ఆదివారం మమత తల్లిదండ్రులు హైదరాబాద్‌కు వెళ్లగా, ఆమె సోదరి భవాని వ్యవసాయ బావి వద్దకు వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాను ప్రేమించిన వ్యక్తి మోసం చేశాడని పేర్కొంటూ మమత ఒక నోట్ రాసింది.అనంతరం సోదరికి ఫోన్ చేసి 'అమ్మానాన్న జాగ్రత్త' అని చెప్పి చున్నీతో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహలిత్య చేసుకుంది.బావి వద్ద నుంచి ఇంటికి వచ్చిన మమత సోదరి భవానిఢ ఆమె ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చింది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యుగంధర్ తెలిపారు.

# హైదరాబాద్‌కు బుల్లెట్ ట్రైన్.. శంషాబాద్ వద్ద మెట్రోతో అనుసంధానం!

**హైదరాబాద్ కేంద్రంగా మూడు బుల్లెట్ ట్రైన్ కారిడార్ల ప్రతిపాదన**
**శంషాబాద్ వద్ద హైస్పీడ్ రైల్ టెర్మినల్‌కు మెట్రో రైలు అనుసంధానం**
**విమానాశ్రయం, ఓఆర్ఆర్, మెట్రో, బుల్లెట్ రైలు ఒకేచోట కలిసేలా మెగా జంక్షన్**
**ప్రాజెక్టుపై క్షేత్రస్థాయి అధ్యయనానికి అధికారులకు ప్రభుత్వ ఆదేశాలు**

**మన దునియా,హైదరాబాద్: మార్చి10**



రాజధాని నగర రవాణా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు రంగం సిద్ధమవుతోంది. నగర శివారులోని శంషాబాద్ కేంద్రంగా ఏర్పాటు కానున్న హైస్పీడ్ రైల్ (బుల్లెట్ ట్రైన్) నెట్‌వర్క్‌ను మెట్రో రైలుతో అనుసంధానించే బృహత్ ప్రణాళికపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మెగా ప్రాజెక్టుపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని అధికారులకు మౌఖిక ఆదేశాలు జారీ అయినట్లు విశ్వసనీయ సమాచారం. కేంద్ర ప్రభుత్వం 2026-27 బడ్జెట్‌లో హైదరాబాద్ నుంచి బెంగళూరు, చెన్నై, పుణె నగరాలకు మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లను ప్రతిపాదించిన విషయం తెలిసిందే. గంటకు 300 నుంచి 350 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఈ రైళ్ల కోసం శంషాబాద్ విమానాశ్రయానికి దగ్గరలో ఉన్న బహదూర్‌గూడ, రషీద్‌గూడ ప్రాంతాల్లో భారీ టెర్మినల్ నిర్మించనున్నారు. ఇందుకోసం అవసరమైన సుమారు 500 ఎకరాల భూమిని సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సుముఖత చూపింది. మరోవైపు, మెట్రో రెండో దశలో భాగంగా నాగోల్ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి, అక్కడి నుంచి ఫ్యూచర్ సిటీ వరకు కొత్త లైన్లు నిర్మిస్తున్నారు. ఈ మెట్రో మార్గాలను నేరుగా ప్రతిపాదిత హైస్పీడ్ రైల్ టెర్మినల్‌తో కలపాలని ప్రభుత్వం యోచిస్తోంది. తద్వారా శంషాబాద్ విమానాశ్రయం, ఔటర్ రింగు రోడ్డు, మెట్రో రైలు, బుల్లెట్ ట్రైన్ అనే నాలుగు ప్రధాన రవాణా వ్యవస్థలు ఒకేచోట కలిసేలా ఒక మెగా జంక్షన్‌ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# త్వరలో 4 రాష్ట్రాలకు ఎన్నికలు!

**మన దునియా,న్యూఢిల్లీ:మార్చి 10**




దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను ఈ వారం లోగా ప్రకటిం చే అవకాశం ఉందని ఎన్నికల సంఘం వర్గాలు తెలిపాయి. అసోం, కేరళ, తమిళ నాడు, పశ్చిమ బెంగాల్, రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంత మైన పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించేందుకు ఎన్నికల సంఘం సిద్ధంగా ఉందని సమాచారం. ప్రస్తుతం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలోని పూర్తి స్థాయి ఎన్నికల సంఘం బృందం బంగాల్ లో పర్యటిస్తోంది. ఆ బృందం లో ఎన్నికల కమిషనర్లు సుఖ్ బిర్ సింగ్ సంధు, వివేక్ జోషి కూడా ఉన్నారు.బంగాల్ లో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన తర్వాత ఈ రోజు బృందం దిల్లీకి తిరిగి వెళ్లనుంది. అక్కడ ఎన్నికల ఏర్పాట్లపై అన్ని రాష్ట్రాల్లో సమీక్ష పూర్తి చేసిన తర్వాత ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశముందని ఎన్నికల సంఘం వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే అసోం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాల్లో ఎన్నికల సన్నాహకాలను ఎన్నికల కమిషన్ పరిశీలిం చింది. ఇప్పుడు బంగాల్ సమీక్ష అనంతరం షెడ్యూ ల్ ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది.ఇప్పటికే ఆ నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ కాలపరిమితులు కూడా ముగింపుకు చేరుకుంటు న్నాయి. అసోం అసెంబ్లీ గడువు మే 20న ముగియనుంది. కేరళ అసెంబ్లీ కాలపరిమితి మే 23న ముగుస్తుంది. తమిళనాడు అసెంబ్లీ గడువు మే 10న ముగియ నుండగా, బంగాల్ అసెంబ్లీ కాలపరిమితి మే 7న ముగియనుంది. అలాగే కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో కూడా ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికల్లో పారదర్శకత ను మరింత పెంచేందుకు ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రత్యక్షంగా పర్యవేక్షించేం దుకు!అన్ని పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్ అమలు చేయాలని నిర్ణయించింది. ఎన్నికల సమయంలో జరిగే ప్రక్రియను ప్రత్య క్షంగా పర్యవేక్షించేందుకు ఆ విధానం ఉపయోగపడు తుందని అధికారులు తెలిపారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాల్లో జరిగే ఓటింగ్ ప్రక్రియను ఎన్నికల అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించగ లుగుతారు. రిటర్నింగ్ ఆఫీసర్,జిల్లా ఎన్నికల అధికారి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, స్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. దీంతో ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడగలుగుతామని అధి కారులు చెబుతున్నారు.

## భూపాలపల్లి జిల్లాలో నకిలీ డాక్టర్ క్లినిక్‌పై దాడి, 45,000 విలువైన మందులు స్వాధీనం

**మన దునియా జయశంకర్ జడలపేట:మార్చి10**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం జడలపేట గ్రామంలో నకిలీ వైద్యుడు నడిపిస్తున్న క్లినిక్‌పై తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దాడి చేశారు.దాడిలో యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్ సహా సుమారు 50 రకాల మందులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు ₹45,000గా అధికారులు తెలిపారు.అర్హతలేని వ్యక్తులు యాంటీబయోటిక్స్ మరియు స్టెరాయిడ్స్ విక్రయించడం ప్రజారోగ్యానికి ప్రమాదకరమని అధికారులు హెచ్చరించారు. కేసుపై మరింత దర్యాప్తు కొనసాగుతోంది.

మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం



# త్వరలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ?

**కలం నిఘా :న్యూస్ ప్రతినిధి**

**మన దునియా,న్యూఢిల్లీ:మార్చి 10**




కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కు, పెన్షనర్లకు మోదీ ప్రభు త్వం తీపి కబురు అందిం చింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 8వ కేంద్ర వేతన సంఘం ప్రక్రియ ఇప్పుడు వేగం పుంజుకుంది. నవంబర్ 3, 2025న ఈ కమిషన్‌ను ఏర్పాటు చేసిన ప్రభుత్వం, తాజాగా ఉద్యోగ సంఘా లు, పెన్షనర్లు, సామాన్య ప్రజల నుంచి సూచనలు, సలహాలను ఆహ్వానిస్తూ అధికారిక నోటీసు విడుదల చేసింది. దీనివల్ల రాబోయే రోజుల్లో లక్షలాది మంది ఉద్యోగుల జీతభత్యాల్లో పెను మార్పులు వచ్చే అవకాశం ఉంది. ఆన్‌లైన్‌లోనే అన్నీ.. ఏప్రిల్ 30 ఆఖరి తేదీ కేంద్ర ప్రభుత్వ ఉద్యో గుల జీతాలు, అలవెన్సు లు, పెన్షన్ల నిర్మాణాన్ని సమీక్షించడమే ఈ కమిష న్ ప్రధాన ఉద్దేశ్యం. తమ డిమాండ్లు లేదా ప్రతిపా దనలను పంపాలనుకునే వారు కేవలం ఆన్‌లైన్ ద్వారానే సమర్పించాలని కమిషన్ స్పష్టం చేసింది. దీనికోసం ప్రత్యేకంగా ఒక ఆన్‌లైన్ ఫామ్ అందు బాటులోకి తెచ్చారు. దీన్ని అటు పే కమిషన్ వెబ్‌సైట్‌లో లేదా వీఎ+శీజ పోర్టల్‌లో పూర్తి చేయవ చ్చు. పోస్ట్ ద్వారా పంపే లెటర్లు, ఈమెయిల్స్ లేదా పీడీఎఫ్ ఫైళ్లను కమిషన్ అస్సలు పరిగణనలోకి తీసుకోదు. ఈ సూచనలు పంపడానికి ఏప్రిల్ 30, 2026 వరకు సమయం ఇచ్చారు. 66 శాతం వరకు పెరగనున్న బేసిక్ శాలరీ? ఉద్యోగ సంఘాల డిమాండ్లను గనుక ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటే, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో భారీ పెరుగుదల కనిపిస్తుంది. ప్రాథమిక అంచనాల ప్రకారం, ఉద్యోగుల బేసిక్ శాలరీ ఏకంగా 66 శాతం వరకు పెరిగే ఛాన్స్ ఉంది. అంటే కేవలం జీతం పెరగడమే కాకుండా, కనీస వేతనాన్ని నిర్ణయించే పాత పద్ధతి కూడా మారబోతోం ది. ధరల పెరుగుదల, ప్రస్తుత జీవన ప్రమాణా లకు అనుగుణంగా జీతా లు ఉండాలని యూనియ న్లు పట్టుబడుతున్నాయి. 1956 నాటి ఫార్ములాకు చెక్ ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగుల జీతాలను 1956లో రూపొందించిన పాత ఫార్ములా ఆధారం గానే నిర్ణయిస్తున్నారు. దీని ప్రకారం ఒక ఉద్యోగి కుటుంబంలో ముగ్గురు సభ్యులు భార్య, భర్త, ఒక బిడ్డ మాత్రమే ఉంటారని లెక్కగట్టేవారు. కానీ నేటి కాలంలో కుటుంబ బాధ్యతలు పెరిగాయని, తల్లిదండ్రులతో పాటు కనీసం ఇద్దరు పిల్లలను పరిగణనలోకి తీసుకుని కుటుంబ సభ్యుల సంఖ్య ను ఐదుగా లెక్కించాలని యూనియన్లు డిమాండ్ చేస్తున్నాయి.

# రమాదేవి మల్టీస్పెషల్టి హాస్పిటల్ వెంటనే సీజ్ చేయండి

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్**

**మన దునియా,విజయవాడ: తిరుపతి:మార్చి10**




విజయవాడ: తిరుపతి నగరంలోని స్థానిక భవాని నగర్ లో ఉన్న రమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను వెంటనే సీజ్ చేయాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మంగళవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ పలమనేరు మండలం జీడిమకుల పల్లికి చెందిన శ్రీనివాస్ అనే యువకుడు బ్రెయిన్ స్ట్రోక్ తో తొమ్మిది రోజుల క్రితం హాస్పిటల్లో అడ్మిషన్ అయినప్పటికీ 3 లక్ష రూపాయలు యాజమాన్యం వసూలు చేయడం జరిగిందని వివరించారు. చివరకు ఠాగూర్ తరహా వైద్యం అందించి తల్లిపుస్తుల తాకట్టు పెట్టి హాస్పిటల్లో ఫీజు చెల్లించిన కుటుంబ సభ్యులు మరణించినప్పటికీ ఏమాత్రం మానవత్వం చెప్పుకుంటూ 45 వేల రూపాయలు చెల్లించాలని మంగళవారం ఉదయం నుంచి మృతదేహాన్ని అంటిపెట్టుకొని దందా నడిపిన ఆసుపత్రి యాజమాన్యం ఏ మాత్రం మానవత్వం లేకపోవడంతో పాటు సంబంధిత ఎమ్మెల్యే ఫోన్ చేసిన స్పందించకుండా నిర్లక్ష్యంగా మాట్లాడి డబ్బులు వసూలు చేసిన హాస్పిటల్ పై హాస్పిటల్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వెంటనే విచారణ చేపట్టి హాస్పిటల్ పై విచారణ చేపట్టి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. పేదల రక్తాన్ని జలగల్లాగా రక్తం తాగుతున్న రమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పై నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే జ్యుడీషియల్ విచారణ చేపట్టాలని సిపిఐ గా డిమాండ్ చేస్తున్నదని రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. హాస్పిటల్ పై చర్యలు తీసుకొని పక్షంలో తాము ఆందోళన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. దానికి తోడు జిల్లా వైద్యానికి శాఖ అధికారులు కూడా ప్రైవేట్ హాస్పిటల్ పై నిర్లక్ష్యం వహించడం బాధ్యత రహితంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఇంకనైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విచారణ చెప్పటాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీగా తీవ్రంగా ఖండిస్తూ ఆ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# హైదరాబాద్ చేరుకున్న నూతన గవర్నర్!

**తెలంగాణ నూతన గవర్నర్ గా రేపు ప్రమాణ స్వీకారం?**

**మన దునియా,హైదరాబాద్:మార్చి 10**



తెలంగాణ నూతన గవర్నర్‌గా నియమితులైన శివప్రతాప్ శుక్లా హైదరాబా ద్ కు చేరుకున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు శంషాబాద్ విమానాశ్రయా నికి చేరుకున్న గవర్నర్ దంపతులకుకు సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, మంత్రులు మరియు ఉన్నతాధికారు లు ఘనస్వాగతం పలికారు. ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేపట్టిన గవర్నర్ల బదిలీల్లో భాగంగా హిమా చల్ ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న శివప్రతాప్ శుక్లాను తెలంగాణకు బదిలీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తు తం తెలంగాణ గవర్నర్‌గా ఉన్న జిష్ణుదేవ్ వర్మ మహారాష్ట్రకు బదిలీ అయ్యారు.

ఈ నెల 16న అసెంబ్లీలో నూతన గవర్నర్ తొలి ప్రసంగం:

రేపు బుధవారం హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ చేతుల మీదుగా కొత్త గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు లోక్ భవన్‌లో జరుగుతున్నాయి. రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు మార్చి 16 నుంచి ప్రారంభం కానున్నాయి. అసెంబ్లీ సమావేశాల తొలి రోజున ఉభయ సభలను ఉద్దేశించి నూతన గవర్నర్ శివప్రతాప్ శుక్లా తన తొలి ప్రసంగం చేయనున్నారు. ఆరోజు నిర్వహించే అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధిం చిన బడ్జెట్‌ను ప్రవేశపెట్ట నుంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శివప్రతాప్ శుక్లా బీజేపీలో సీనియర్ నేతగా సుదీర్ఘ కాలం పనిచేశారు. యూపీ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. 2017 నుంచి 2019 వరకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా సేవలందించారు. ఫిబ్రవరి 2023 నుంచి హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.

# ఇకపై పొలాలకు గడ్డిమందు కొనాలంటే ప్రిస్క్రిప్షన్ తప్పనిసరి

**మన దునియా హైదరాబాద్ మార్చి 10**



పంటపొలాల్లో కలుపు నివారణకు ఉపయోగించే గడ్డిమందు కొనుగోలుపై నిబంధనలు విధించనున్న తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ అధికారులు పొలాలను పరిశీలించి, గడ్డిమందు అవసరమైతే ప్రిస్క్రిప్షన్ ఇవ్వాలని,దాని ఆధారంగా రైతులు గడ్డిమందు కొనుగోలు చేయాలని ఆదేశాలు

# దేశంలో మహిళా బిలియనీర్ ప్రజాప్రతినిధులు.. టాప్-3 ఏపీ నుంచే!

**దేశంలో 14 మంది మహిళా ప్రజాప్రతినిధులు బిలియనీర్లుగా గుర్తింపు**
**అత్యంత సంపన్నుల జాబితాలో తొలి మూడు స్థానాలు ఏపీ ఎమ్మెల్యేలవే**
**రూ.716 కోట్లతో టీడీపీ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి మొదటి స్థానం**
**చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం కేవలం 10 శాతమేనన్న ఏడీఆర్**
**తెలంగాణతో పోలిస్తే ఏపీ మహిళా ప్రజాప్రతినిధుల సగటు ఆస్తి చాలా అధికం**

**మన దునియా,ఆంధ్రప్రదేశ్:మార్చి 10**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏడీఆర్ 'విమెన్ పొలిటికల్ పార్టిసిపేషన్ అండ్ రిప్రజెంటేషన్ ఇన్ ఇండియా' పేరుతో ఈ నివేదికను విడుదల చేసింది. 2024 సార్వత్రిక ఎన్నికల అఫిడవిట్ల ఆధారంగా ఈ విశ్లేషణ చేసింది. ఈ నివేదిక ప్రకారం రూ.716 కోట్ల ఆస్తితో ప్రశాంతి రెడ్డి మొదటి స్థానంలో ఉండగా, కడప టీడీపీ ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి రూ.388 కోట్ల ఆస్తితో రెండో స్థానంలో ఉన్నారు. ఇక, నెల్లిమర్ల నుంచి గెలిచిన జనసేన ఎమ్మెల్యే లోకం నాగమాధవి రూ.291 కోట్ల ఆస్తులతో మూడో స్థానంలో నిలిచారు. ఈ 14 మంది మహిళా బిలియనీర్ల మొత్తం ఆస్తి విలువ రూ.8,234 కోట్లుగా ఏడీఆర్ పేర్కొంది.

# లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా పై అవిశ్వాసం?

**కలం నిఘా: న్యూస్ ప్రతినిధి**




**మన దునియా,న్యూఢిల్లీ:మార్చి 10**

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చింది. తీర్మానాన్ని కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ మంగళవారం సభలో ప్రవేశపెట్టారు. అనంతరం అవిశ్వాసంపై చర్చ ప్రారంభమైంది. దీనికోసం 10 గంటలు కేటాయించా రు. అనంతరం అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ నిర్వహించనున్నారు.తీర్మానంపై చర్చ సందర్భం గా సభను నడపటానికి ప్రత్యేక సభాపతిని నియమించాలని విపక్షాలు కోరాయి. ఇందుకు కేంద్రం అంగీకరించింది. సీనియర్ ఎంపీ, ఛైర్‌పర్సన్స్ ప్యానెల్ సభ్యుడు జగదాంబికా పాల్‌ను నియమించింది. జగదాంబికా పాల్ నేతృత్వంలో అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభలో చర్చ కొనసాగుతోంది.రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాట్లాడేందుకు విపక్ష నేత రాహుల్ గాంధీకి అవకాశం ఇవ్వలేదు. 8 మంది సభ్యులపై సస్పెన్షన్ వేటు వేశారు. కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధార ఆరోపణలు చేసిన బీజేపీ ఎంపీ నిశికాంత్ దుబెపై చర్యలు చేసుకోలేదు. దీంతో విపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని తీసుకొచ్చా యి. ఇందుకోసం మొత్తం 118 మంది ఎంపీల సంతకాలు సేకరించినట్లు తెలుస్తోంది.చర్చ అనంతరం అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరుగుతుంది. అవిశ్వాస తీర్మానం ఆమోదం పొందా లంటే సాధారణ మెజార్టీ 272 ఓట్లు కావాలి. ప్రస్తుతం లోక్‌సభలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేకు 293 సంఖ్యాబలం ఉంది. ప్రతిపక్షాలకు 238 మంది ఎంపీలు మాత్రమే ఉన్నారు. దీంతో విపక్షాలు తీర్మానం నెగ్గే అవకాశాలు కనిపించటం లేదు.

# వరంగల్లో ఘోరం.. భార్యను రోకలిబండతో కొట్టి చంపిన భర్త!

**మన దునియా,వరంగల్ జిల్లా కాశీబుగ్గ:మార్చి 10**



వరంగల్ జిల్లా కాశీబుగ్గ ఎస్సార్ నగర్లో దారుణం జరిగింది. ఆటో డ్రైవర్ అబ్బరబోయిన రాజు గొడవలో తన భార్య అనిత (40) తలపై రోకలిబండతో బలంగా కొట్టాడు. తీవ్ర గాయాలైన ఆమెను కుటుంబ సభ్యులు ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందింది. సమాచారం అందుకున్న ఇంతేజార్గంజ్ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. కుటుంబ కలహాలే ఈ హత్యకు కారణమని అనుమానిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# పీజీ వైద్య విద్యార్థిని దీపిక కేసులో సీనియర్ అరెస్ట్

**పీజీ వైద్యురాలు దీపిక మృతి కేసులో ట్విస్ట్.. సీనియర్ డాక్టర్ అరెస్ట్!**
**ప్రేమించి పెళ్లికి నిరాకరించిన అమర్ సహస్‌రెడ్డి**
**ఆత్మహత్యకు ప్రేరేపించినట్లు పోలీసుల నిర్ధారణ**
**నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు**
**మరణానికి ముందు రెండు గంటల పాటు ఫోన్ సంభాషణ**
**మత్తు ఇంజక్షన్ తీసుకుని తనువు చాలించిన దీపిక**



**మన దునియా,హైదరాబాద్: మార్చి10**

పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన అమర్ సహస్‌రెడ్డి, అనంతపురానికి చెందిన దీపిక ఏడాది కాలంగా ప్రేమించుకుంటున్నారు. అయితే, అమర్ తన ఎంబీబీఎస్ బ్యాచ్‌మేట్‌తో పెళ్లి నిశ్చయం చేసుకుని దీపికను దూరం పెట్టడం ప్రారంభించాడు. దీపిక మరణించిన రోజు రాత్రి 10:40 నుంచి అర్ధరాత్రి 12:30 వరకు వీరిద్దరి మధ్య సుదీర్ఘంగా ఫోన్ సంభాషణ జరిగింది. తాను వేరే అమ్మాయిని పెళ్లి చేసుకుంటున్నానని, నిన్ను వివాహం చేసుకోలేనని అమర్ తెగేసి చెప్పడంతో మనస్తాపానికి గురైన దీపిక ఆత్మహత్యకు పాల్పడింది.ఆపరేషన్ థియేటర్లలో రోగులకు మత్తు ఇచ్చే సమయంలో కండరాలు రిలాక్స్ అయ్యేందుకు వాడే ఇంజక్షన్‌ను అధిక మోతాదులో తీసుకోవడం వల్లే దీపిక మృతి చెందినట్లు ఫోరెన్సిక్ నివేదిక ధ్రువీకరించింది. అంతకుముందు దీపిక తండ్రి అమర్‌ను ప్రశ్నించగా.. తనకు ఏమీ తెలియదని అబద్ధం చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేశాడు. చివరకు కాల్ డేటా, ఇతర ఆధారాలతో పోలీసులు నిందితుడిని కటకటాల్లోకి నెట్టారు

# ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**మన దునియా,న్యూఢిల్లీ:మార్చి 10**



న్యూఢిల్లీలో మల్లికార్జున ఖర్గే గారిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిగా పార్టీ సీనియర్ నాయకురాలు ఎర్రబెల్లి స్వర్ణను ఏఐసీసీ అధిష్ఠానం నియమించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారితో కలిసి ఎర్రబెల్లి స్వర్ణ గారు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గారిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ఎర్రబెల్లి స్వర్ణ తెలిపారు. తెలంగాణలో మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని మరింత పెంచుతూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, మహిళా కాంగ్రెస్ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు.

# శిథిలావస్థకు చేరిన అమరధామం పార్క్

**మన దునియా,పరకాల:మార్చి 10**



పరకాలకు వన్నె తెచ్చే విధంగా ఉన్న అమరధామం దాని పక్కన గల పార్కు శిథిలావస్థకు చేరింది. పార్కులో గల బెంచీలు విరిగిపోయినాయి, జిమ్ పరికరాలు కొన్ని మాత్రమే పనిచేస్తున్నాయి, ఈ పార్కులో అసాంఘిక కార్యకలాపాలు కూడా జరుగుతున్నాయి, ఇన్ని రోజులు చైర్ పర్సన్ లేనందున పార్క్ పట్టించుకునే నాధుడు లేడు. పార్కుల్లో పంచాయతీల కు అడ్డగా మారింది. ఎంతో దూరం నుంచి వచ్చే పర్యటకులకు ఇక్కడ పరిస్థితులు చూసి చాలా బాధతో నిష్క్రమిస్తున్నారు. ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని పరకాల్లో ఉన్న ఒకే ఒక పార్కును కాపాడాలని పరకాల చైర్ పర్సన్ సునీల్ గారిని విజ్ఞప్తి చేస్తున్నాము.

# బుల్ బార్‌లపై కేంద్రం నిషేధం - మీ కారుకు ఉంటే వెంటనే తీసేయండి,లేదంటే ఫైన్ తప్పదు

**మన దునియా,న్యూఢిల్లీ:మార్చి 10**

భారత్‌లో చాలా మంది వాహనదారులు తమ కారును మరింత ఆకర్షణీయంగా కనిపించేందుకు లేదా అదనపు రక్షణ కోసం కొన్ని యాక్సెసరీలను అమర్చుకుంటారు.వాటిలో ముఖ్యంగా కనిపించేది బంపర్ గార్డ్. దీనిని సాధారణంగా బుల్ బార్ లేదా క్రాష్ గార్డ్ అని కూడా పిలుస్తారు.ఈ మెటల్ బార్‌లను సాధారణంగా కారు ముందు లేదా వెనుక బంపర్‌పై అమరుస్తారు.ముఖ్యంగా ఎస్ యు వలు లేదా పెద్ద కార్లలో ఇవి ఎక్కువగా కనిపిస్తాయి. ఇవి కారుకు రక్షణ కల్పిస్తాయని చాలా మంది భావిస్తారు.కానీ,ఇందులో పూర్తిగా వాస్తవం లేదు. నిజానికి, మన దేశంలో ఈ బుల్ బార్‌లు/బంపర్ గార్డ్‌లను వాడటం చట్టవిరుద్ధం అనే విషయం చాలా మందికి తెలియదు.

2017లోనే కేంద్రం నిషేధం

వాహన భద్రతను దృష్టిలో ఉంచుకుని,'రోడ్డు రవాణా & రహదారుల మంత్రిత్వ శాఖ2017లో కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా కార్లకు బుల్ బార్‌లు లేదా బంపర్ గార్డ్‌లను నిషేధించింది.కార్లకు మాత్రమే కాదు,ఈ నిబంధన దాదాపు అన్ని రకాల వాహనాలకు వర్తిస్తుంది.ముఖ్యంగా ఎస్ య విలు,జీపులు లేదా ఇతర కార్లకు అదనంగా అమర్చే మెటల్ గార్డ్‌లు వాహన భద్రత ప్రమాణాలకు విరుద్ధమని అధికారులు స్పష్టం చేశారు.

ఎయిర్‌బ్యాగ్‌లపై ప్రభావంబంపర్ గార్డ్‌లు కారుకు అదనపు రక్షణ ఇస్తాయని చాలా మంది భావిస్తారు. కానీ భద్రత నిపుణుల ప్రకారం ఇవి ప్రమాద సమయంలో ఎయిర్‌బ్యాగ్ వ్యవస్థ పనితీరును దెబ్బతీసే అవకాశం ఉంది.సాధారణంగా కారు ఢీకొన్నప్పుడు వాహనంలోని సెన్సార్‌లు ప్రభావాన్ని గుర్తించి వెంటనే ఎయిర్‌బ్యాగ్‌లను తెరుస్తాయి.కానీ ముందు భాగంలో బుల్ బార్ లేదా బంపర్ గార్డ్ ఉండటం వల్ల ఆ ప్రభావం సెన్సార్‌లకు సరైన విధంగా చేరకపోవచ్చు.దీని కారణంగా,కొన్ని సందర్భాల్లో ఎయిర్‌బ్యాగ్‌లు సమయానికి పని చేయకపోవచ్చు. దీంతో వాహనంలో ప్రయాణిస్తున్న వారికి ప్రమాదం పెరిగే అవకాశం ఉంటుంది.

పాదచారులకు కూడా ప్రమాదం

బుల్ బార్ లేదా బంపర్ గార్డ్ కేవలం కారులో ఉన్నవారికే కాకుండా




పాదచారులకు కూడా ప్రమాదకరం.ఈ మెటల్ బార్‌లు చాలా దృఢంగా ఉండటం వల్ల ప్రమాద సమయంలో గాయాల తీవ్రత పెరిగే అవకాశం ఉంది. సాధారణంగా,ప్రమాద సమయంలో పాదచారులపై ప్రభావాన్ని కొంత వరకు తగ్గించేలా కార్ల బంపర్‌లను రూపొందిస్తారు.కానీ బుల్ బార్‌లు ఉండటం వల్ల ఆ రక్షణ తగ్గిపోతుంది. రోడ్డుపై నడిచే వ్యక్తులకు తీవ్రమైన గాయాలు అయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

ఎంత జరిమానా పడుతుంది?

కారుకు బుల్ బార్ లేదా బంపర్ గార్డ్ అమర్చడం మోటారు వాహనాల చట్టం 1988 ప్రకారం నేరం. సెక్షన్ 190 & 191 కింద చర్యలు తీసుకునే అవకాశం ఉంది.ట్రాఫిక్ పోలీసులు తనిఖీల సమయంలో వాహనంలో బుల్ బార్ కనిపిస్తే రూ.1000 నుంచి రూ.5000 వరకు జరిమానా విధించవచ్చు.అదేవిధంగా,రోడ్లపై బుల్ బార్‌తో వాహనం నడుపుతున్నట్లు గుర్తిస్తే, అక్కడికక్కడే వాటిని తొలగించే అధికారం కూడా ట్రాఫిక్ పోలీసులకు ఉంటుంది. వాహనదారులు గుర్తుంచుకోవాల్సిన విషయం చాలా మంది స్టైల్ కోసం లేదా కారుకు రక్షణ కోసం బుల్ బార్‌లను అమర్చుకుంటున్నారు. కానీ ఇవి చట్టపరంగా నిషేధితమైనవే కాకుండా భద్రత పరంగా కూడా ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు.అందుకే మీ కారులో బుల్ బార్ లేదా బంపర్ గార్డ్ ఉంటే వెంటనే తొలగించడం మంచిది. లేకపోతే ట్రాఫిక్ పోలీసులు తనిఖీ సమయంలో జరిమానా తప్పకపోవచ్చు.

# కన్నీటి పర్యంతమవుతున్న ఈ వృద్ధురాలి పేరు ముట్టెని రత్నమ్మ.

**మన దునియా,నల్గొండ జిల్లా: మార్చి10**

తన బాధను చెప్పుకోవడానికి సోమవారం నల్గొండ కలెక్టరేట్లో ప్రజావాణికి వచ్చారు. ఆమెను పలకరించగా కన్న కుమారులు ఇంట్లోకి రానీయకుండా.. అన్నం పెట్టకుండా వేధిస్తున్నారని కన్నీటిపర్యంతమయ్యారు. "మాది నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం రామలింగాలగూడెం. ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె సంతానం. పిల్లలు చిన్న వయసులో ఉన్నప్పుడే నా భర్త మృతి చెందారు. అప్పటి నుంచి ఒంటరిగా ఎన్నో కష్టాలు పడి పిల్లలను పెంచి పెళ్లిళ్లు చేశా.భర్త సంపాదించిన ఆరు ఎకరాల భూమిని, కష్టపడి కట్టుకున్న ఇంటిని కొడుకులిద్దరూ సమానంగా పంచుకున్నారు. ఇప్పుడు నన్ను ఇంటి నుంచి గెంటివేశారు. ఆకలవుతున్నా అన్నం పెట్టకుండా హింసించారు.నా బాధను చూసి చుట్టుపక్కల వారు అక్కున చేర్చుకుని.. కొన్ని రోజులు భోజనం పెట్టి ఆదుకున్నారు. అది చూసి కూడా కొడుకుల మనసు కరగలేదు. తప్పని పరిస్థితుల్లో కుమార్తె వద్ద తలదాచుకుంటున్నా.నా బాధను అధికారులకు విన్నవించుకోవడానికి వచ్చా" అని రత్నమ్మ కన్నీటి పర్యంతమయ్యారు.



# యాదాద్రి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం తల్లి, ఇద్దరు కుమారులు మృతి

**మన దునియా,యాదాద్రి భువనగిరి జిల్లా:మార్చి 10**

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. డీసీఎం వ్యాన్ అతివేగంగా వచ్చి ఆటోను ఢీకొట్టడంతో తల్లి, ఇద్దరు కుమారులు మృతి చెందారు. ఈ విషాద ఘటన భువనగిరి మండలం వడపర్తి గ్రామ శివారులో సోమవారం సాయంత్రం జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారండ బీఎన్ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన దొంకెన కేతమ్మ (56) కిరాణా దుకాణం నిర్వహిస్తుండగా, ఆమె భర్త శ్రీనివాస్ గీత వృత్తి చేస్తున్నారు. వీరికి కుమారులు నరేశ్ (35), ఉమేశ్, సురేశ్ (28) ఉన్నారు.నరేశ్‌కు మూర్ఛవ్యాధి ఉండటంతో ఇంటి వద్దే ఉండేవాడు. సురేశ్ ఆర్టీసీలో ఒప్పంద డ్రైవర్‌గా పని చేస్తూ ఖాళీ సమయంలో సొంత ఆటో కూడా నడిపేవాడు.సోమవారం మధ్యాహ్నం తల్లి కేతమ్మ, కుమారులు నరేశ్, సురేశ్ కలిసి కిరాణా సరకులు తెచ్చేందుకు ఆటోలో భువనగిరికి వెళ్లి సాయంత్రం తిరిగి వస్తున్నారు.ఈ క్రమంలో భువనగిరి నుంచి బీఎన్ తిమ్మాపూర్ వైపు వస్తుండగా అతివేగంగా వచ్చిన డీసీఎం వ్యాన్ ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టింది. అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన మరో డీసీఎం కూడా నియంత్రణ కోల్పోయి ముందున్న వ్యాన్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఆటో నడుపుతున్న సురేశ్, అతని అన్న నరేశ్ అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలపాలైన కేతమ్మను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆమె కూడా మృతి చెందారు.ప్రమాదం అనంతరం వ్యాన్ల డ్రైవర్లు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనాస్థలాన్ని డీఎస్పీ రవీందర్, గ్రామీణ సీఐ చంద్రబాబు పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
RNI Number
మార్చి । బుధవారం । 11 । 2026



# రెండ్రోజుల పాటు బాగా తిని, హాయిగా నిద్రపోతా: సూర్యకుమార్ యాదవ్

భారత్‌లో వరల్డ్ కప్ గెలవడం చాలా ప్రత్యేకమన్న టీమిండియా కెప్టెన్

తదుపరి లక్ష్యం 2028 ఒలింపిక్స్‌లో స్వర్ణం గెలవడమేనని వెల్లడి

నాపై రోహిత్ శర్మ ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టానన్న సూర్యకుమార్

విజయం తర్వాత ఉదయం 8 గంటల వరకు సంబరాలు చేసుకున్నామని వెల్లడి



టీ20 ప్రపంచకప్ వంటి మెగా టోర్నీని గెలిచిన తర్వాత మీ తదుపరి ప్రణాళిక ఏంటి? అని అడిగితే ఏ కెప్టెన్ అయినా తర్వాతి సిరీస్‌ల గురించో, భవిష్యత్ సవాళ్ల గురించో చెబుతారు. కానీ టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాత్రం చాలా సరదాగా, సింపుల్‌గా సమాధానమిచ్చాడు. "ప్రస్తుతానికి నా ప్లాన్ ఒక్కటే. ఇంటికి వెళ్లి, మంచి భోజనం చేసి, రెండ్రోజులు హాయిగా నిద్రపోవాలి. ఆ తర్వాతే మిగతా విషయాల గురించి ఆలోచిస్తా" అని తన తక్షణ కర్తవ్యాన్ని వెల్లడించాడు. స్వదేశంలో జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో గెలిచి, ఈ ఘనత సాధించిన తొలి ఆతిథ్య జట్టుగా చరిత్ర సృష్టించిన ఆనందంలో ఉన్న సూర్య... ముంబైలోని తన నివాసం వద్ద మీడియాతో మాట్లాడాడు. ఈ విజయం జట్టు సభ్యులదే కాదు, అభిమానులది కూడా అని అన్నాడు. "మీరంతా మాతో సమానంగా సంబరాలు చేసుకున్నారు. మీ అందరికీ అభినందనలు. భారత్‌లో ప్రపంచకప్ గెలవడం చాలా ప్రత్యేకమైన అనుభూతి. ఎంతో మంది మద్దతు, ప్రార్థనల వల్లే ఇది సాధ్యమైంది" అని తెలిపాడు. ఈ విజయం వెనుక మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ప్రోత్సాహం ఎంతో ఉందని సూర్య గుర్తు చేసుకున్నాడు. "2024లో రోహిత్ కెప్టెన్సీలోనే మేం టీ20 ప్రపంచకప్ గెలిచాం. ఆ తర్వాత అతడు కెప్టెన్సీ నుంచి తప్పుకున్నప్పుడు నాపై పూర్తి నమ్మకం ఉంచాడు. గత రెండేళ్లుగా ఈ జట్టును విజయవంతంగా నడిపించాను. ఇప్పుడు ప్రపంచకప్ కూడా గెలిచాం. నాపై రోహిత్ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టడం చాలా ఆనందంగా ఉంది. ఈ విజయం యావత్ భారతదేశానిది" అని సూర్య వివరించాడు. టోర్నమెంట్‌కు ముందు రోహిత్ వ్యాఖ్యలను కూడా సూర్య పంచుకున్నాడు. "మీ జట్టు చాలా బాగుంది. ధైర్యంగా ఆడండి. గెలుపు మీదే అవుతుంది" అని రోహిత్ చెప్పిన మాటలు తమలో స్ఫూర్తి నింపాయని అన్నాడు. ప్రస్తుత విజయంతోనే ఆగిపోమని, భవిష్యత్ లక్ష్యాలపై తమకు స్పష్టమైన ప్రణాళిక ఉందని సూర్య వెల్లడించాడు. "2028లో జరగనున్న ఒలింపిక్స్‌లో క్రికెట్ తరఫున దేశానికి స్వర్ణ పతకం అందించడమే మా తదుపరి లక్ష్యం. అదే ఏడాది మరో టీ20 ప్రపంచకప్ కూడా ఉంది. కాబట్టి హ్యాట్రిక్ ప్రపంచకప్‌లు గెలిచేందుకు మా వంతు కృషి చేస్తాం" అని ధీమా వ్యక్తం చేశాడు. ప్రపంచకప్ గెలిచిన రాత్రి జరిగిన సంబరాల గురించి చెబుతూ... "ఆ రాత్రి మేం ఏం చేశామో చెప్పాలనుంది కానీ... ఉదయం 8 గంటల వరకు మేల్కొనే ఉన్నాం. ఒక టీమ్‌గా గెలిచినప్పుడు సంబరాలు కూడా కలిసే చేసుకోవాలి. అందుకే మేమంతా కలిసే ఆనందాన్ని పంచుకున్నాం" అని సూర్య తెలిపాడు. వరుసగా రెండుసార్లు (2024, 2026) ఐసీసీ టోర్నీలు గెలవడంతో తమపై ఒత్తిడి ఉన్నప్పటికీ, సరైన సమయంలో రాణించామని సూర్య పేర్కొన్నాడు. ఒత్తిడి లేకపోతే ఆటలో మజా ఉండదని వ్యాఖ్యానించాడు. ముంబై చేరుకున్న తర్వాతే ప్రపంచకప్ గెలిచామనే అసలైన భావన కలుగుతోందని, ఈ ఆనందం చాలాకాలం పాటు తనతోనే ఉంటుందని చెప్పుకొచ్చాడు. తన క్రికెట్ ప్రయాణం మొదలైన ముంబైని ఎప్పటికీ వీడనని, తాను భారతీయుడిగా గర్విస్తున్నానని సూర్య పేర్కొన్నాడు.

# బీసీలకు రూ.50వేల కోట్లు కేటాయించాలి

**ముదిరాజ్ ఎంప్లాయిస్, ప్రొఫెషనల్స్ అసోషియేషన్ (మెపా) గోనెలవిజేందర్ ముదిరాజ్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.**

**మన దునియా హనుమకొండ జిల్లా: మార్చి 10**



( మెపా) ముదిరాజ్ఎంప్లాయీస్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ గోనెల విజేందర్ ముదిరాజు ఉపాధ్యక్షులు,హన్మకొండ జిల్లా.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని బీసీలు పెద్ద జనాభాలో ఉన్నప్పటికీ, వారికి సమానంగా న్యాయం జరగడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకపై జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించి, బీసీలకు అన్ని విధాలుగా న్యాయం చేయాలని కోరారు. ( మెపా)ముదిరాజ్ ఎంప్లాయీస్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ పిలుపుమేరకు మార్చి 20న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు యాభై వేల కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కుల గణన చేపట్టాలి. అట్రాసిటీ చట్టాన్ని బీసీ కులాలకు కూడా వెంటనే వర్తింపజేయాలి. కేంద్రంలో ఒక బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బ్యాంకులతో సంబంధం లేకుండా,బీసీలకు చెందిన చిన్న వ్యాపారులకు వ్యక్తిగత రుణంగా 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలి కేంద్రం మరియు రాష్ట్రంలో నామినేటెడ్ పదవులలో బీసీలకు 50% రిజర్వేషన్లు కేటాయించాలి. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలలో బీసీ లకు 50% రిజర్వేషన్లు కేటాయించాలి. విద్యా హక్కు చట్టం ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వర్గాల పిల్లలకు ఉచిత విద్యను అందుబాటులోకి తీసుకురావాలి డిమాండ్ చేశారు.

# టీ20 కప్ గెలిచిన మరుసటి రోజే.. 2027 వరల్డ్‌కప్‌పై గంభీర్ కీలక ప్రకటన

**2027 వన్డే ప్రపంచకప్‌పై దృష్టి సారించిన కోచ్ గంభీర్**

**ఐపీఎల్ 2026 ముగిసేలోపు బ్లూప్రింట్ సిద్ధం చేస్తామని వెల్లడి**

**దక్షిణాఫ్రికా పరిస్థితులకు అనువైన ఆటగాళ్లను గుర్తిస్తామని స్పష్టీకరణ**

**జట్టులో వాతావరణంపై వస్తున్న వార్తలను కొట్టిపారేసిన గంభీర్**

టీమిండియా టీ20 ప్రపంచకప్ 2026 టైటిల్ గెలిచిన ఆనందం నుంచి తేరుకోకముందే, భారత జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ భవిష్యత్ ప్రణాళికలను ప్రకటించాడు. 2027లో జరగనున్న వన్డే ప్రపంచకప్ కోసం ఐపీఎల్ 2026 సీజన్ ముగిసే నాటికి తమ వద్ద పూర్తి స్థాయి బ్లూప్రింట్ సిద్ధంగా ఉంటుందని గౌతీ స్పష్టం చేశాడు. ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో న్యూజిలాండ్‌పై ఘన విజయం సాధించి, సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని జట్టు టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ టోర్నీ తర్వాత కొంత విశ్రాంతి తీసుకుని, ఐపీఎల్ ముగిసిన వెంటనే వన్డే ప్రపంచకప్ సన్నాహాలు ప్రారంభిస్తామని గంభీర్ తెలిపాడు. దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే దేశాలు ఆతిథ్యం ఇవ్వనున్న ఈ మెగా టోర్నీలో పిచ్‌లు ఎక్కువగా బౌన్సీగా ఉండే అవకాశం ఉందని అంచనా వేశాడు. "దక్షిణాఫ్రికాలో క్రికెట్ ఆడటం అంత సులభం కాదు. అక్కడి పరిస్థితులకు సరిగ్గా సరిపోయే ఆటగాళ్లను గుర్తించాల్సి ఉంది. సెలక్టర్లు, కోచ్‌లు కలిసి ఈ పని చేస్తారు. ఐపీఎల్ 2026 ముగిసే సమయానికి, 2027 వన్డే ప్రపంచకప్ కోసం భారత్ వద్ద కచ్చితమైన బ్లూప్రింట్ ఉంటుంది" అని గంభీర్ 'ఇండియా టుడే'తో అన్నాడు. ఐపీఎల్ 2026 నుంచి ప్రపంచకప్‌కు మధ్య సుమారు 25 నుంచి 30 వన్డేలు ఆడాల్సి ఉందని, కాబట్టి ఎంత త్వరగా ప్రణాళికలు ప్రారంభిస్తే జట్టుకు అంత మేలు జరుగుతుందని గంభీర్ అభిప్రాయపడ్డాడు.

డ్రెస్సింగ్ రూమ్ వాతావరణంపై ఘాటు వ్యాఖ్యలు

ఇదే సమయంలో జట్టు డ్రెస్సింగ్ రూమ్ వాతావరణానికి సంబంధించిన ప్రశ్నలపై గంభీర్ సూటిగా, ఘాటుగా స్పందించాడు. "నా ఫిలాసఫీ చాలా సింపుల్. జట్టులోని మెజారిటీ సభ్యులు నాతో సంతోషంగా లేకపోతే, నేను ఆ డ్రెస్సింగ్ రూమ్‌లో ఉండటంలో అర్థం లేదు. ఎక్కువ మంది సంతోషంగా ఉంటే, నేను సరైన పని చేస్తున్నట్టే" అని అన్నాడు. జట్టు వాతావరణం బాగాలేదని వచ్చే వార్తలను ఆయన కొట్టిపారేశాడు. "జట్టు వాతావరణం బాగాలేదని చెప్పే మాటలన్నీ పనికిమాలినవి. భారత జట్టుపై మీడియా నిఘా, ఫోకస్ చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే జట్టులోని వాతావరణాన్ని ఎవరూ దాచలేరు" అని గంభీర్ స్పష్టం చేశాడు.




# టీమిండియా పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌కు ఐసీసీ జరిమానా

**టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో అర్ష్‌దీప్ సింగ్‌కు జరిమానా**

**మ్యాచ్ ఫీజులో 15 శాతం కోత, ఒక డీమెరిట్ పాయింట్**

**కివీస్ బ్యాట్స్‌మన్‌పైకి బంతి విసిరినందుకు ఐసీసీ చర్యలు**

**తప్పును అంగీకరించి, బ్యాట్స్‌మన్‌కు క్షమాపణ చెప్పిన పేసర్**

**ఉద్దేశపూర్వకంగా చేయలేదని వివరణ ఇచ్చిన అర్ష్‌దీప్**

టీమిండియా ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్‌కు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) జరిమానా విధించింది. అహ్మదాబాద్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్ మ్యాచ్‌లో ఐసీసీ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు అతని మ్యాచ్ ఫీజులో 15 శాతం కోత విధించింది. దీంతో పాటు అతని ఖాతాలో ఒక డీమెరిట్ పాయింట్‌ను కూడా చేర్చింది. న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో 11వ ఓవర్ ఐదో బంతికి ఈ ఘటన చోటుచేసుకుంది. అప్పటికే 256 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో కివీస్ 102/5తో కష్టాల్లో ఉంది. ఆ సమయంలో బంతిని అందుకున్న అర్ష్‌దీప్, బ్యాట్స్‌మన్ డారిల్ మిచెల్ పైకి అనుచితంగా, ప్రమాదకరంగా విసిరాడు. ఇది ఐసీసీ నియమావళిలోని ఆర్టికల్ 2.9ను ఉల్లంఘించడమేనని మ్యాచ్ రిఫరీ నిర్ధారించారు. గత 24 నెలల కాలంలో అర్ష్‌దీప్‌కు ఇది తొలి తప్పిదం. అయితే, తన తప్పును తెలుసుకున్న అర్ష్‌దీప్, మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ విధించిన శిక్షను అంగీకరించడంతో తదుపరి విచారణ అవసరం రాలేదు. మ్యాచ్ అనంతరం మిచెల్ వద్దకు వ్యక్తిగతంగా వెళ్లి క్షమాపణ చెప్పాడు. "నా త్రో రివర్స్ స్వింగ్ అయి నీకు తగిలింది. అది ఉద్దేశపూర్వకంగా చేసింది కాదు. నన్ను క్షమించు" అని అర్ష్‌దీప్ కోరగా, ఇద్దరూ నవ్వుతూ చేతులు కలిపారు. ఈ వీడియోను న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు పంచుకుంది. ఆన్-ఫీల్డ్ అంపైర్లు రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్, అలెక్స్ వార్ఫ్‌తో పాటు థర్డ్, ఫోర్త్ అంపైర్లు ఈ అభియోగాన్ని మోపారు. కాగా, అర్షదీప్ విసిరిన బంతి మిచెల్ తొడపై బలంగా తగిలింది. దాంతో ఆ ఆజానుబాహుడు... అర్షదీప్ పై నిప్పులు చెరుగుతూ దూసుకువచ్చాడు. అయితే, టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ జోక్యం చేసుకుని మిచెల్ కు నచ్చచెప్పడం, ఆ తర్వాత అర్షదీప్ అతడిని క్షమాపణ కోరడంతో పరిస్థితి సద్దుమణిగింది.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం



## నటి లావణ్య త్రిపాఠికి ఎదురైన ఈ వేధింపుల ఘటనకు సంబంధించి పోలీసులు ఇప్పటికే రంగంలోకి దిగారు.

మన దునియా,హైదరాబాద్: మార్చి10

గత కొంతకాలంగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక వ్యక్తి తనను వేధిస్తున్నాడని, అసభ్యకరమైన మెసేజ్‌లు పంపిస్తూ దూషిస్తున్నాడని లావణ్య త్రిపాఠి హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఆమె ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సిసిఎస్ (CCS) పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ ఎవరిది? ఎక్కడి నుండి ఆపరేట్ అవుతోంది? అనే వివరాలను సేకరిస్తున్నారు. దర్యాప్తు: నిందితుడిని గుర్తించేందుకు పోలీసులు టెక్నికల్ టీమ్ సహాయం తీసుకుంటున్నారు. సోషల్ మీడియాలో సెలబ్రిటీలను లక్ష్యంగా చేసుకుని ఇలాంటి పనులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## ‘రామాయణం‘ నుంచి రణబీర్, సాయి పల్లవి ఫొటోలు లీక్.. !

రామాయణం షూటింగ్ ఫొటోలంటూ కొన్ని స్టిల్స్ వైరల్


అవి నకిలీవని స్పష్టం చేసిన చిత్ర యూనిట్

ఏఐ టెక్నాలజీతో సృష్టించిన ఫేస్–స్వాప్ చిత్రాలని వెల్లడి

రాముడిగా రణబీర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్

ఈ ఏడాది దీపావళికి తొలి భాగం విడుదలయ్యే అవకాశం

బాలీవుడ్ ప్రతిష్ఠాత్మక చిత్రం ‘రామాయణం’కు సంబంధించి సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలు తెగ చక్కర్లు కొడుతున్నాయి. రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి ఉన్న ఈ ఫొటోలు సినిమా సెట్స్ నుంచి లీక్ అయ్యాయని ప్రచారం జరిగింది. అయితే, ఈ ప్రచారంపై చిత్రబృందం స్పందించి, అవన్నీ నకిలీవని స్పష్టం చేసింది.ప్రస్తుతం వైరల్ అవుతున్న చిత్రాలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీతో సృష్టించిన ఫేస్–స్వాప్ చిత్రాలని చిత్రబృందం తెలిపింది. 2015లో వచ్చిన ‘సియా కే రామ్’ అనే టీవీ సీరియల్‌లోని స్టిల్స్‌ను ఉపయోగించి, అందులోని నటీనటుల ముఖాల స్థానంలో రణబీర్, సాయి పల్లవి ముఖాలను ఆకతాయిలు మార్ఫింగ్ చేసినట్లు వివరించింది. ఈ ఫొటోలకు, తమ సినిమాకు ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పింది.నితీశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ ప్రాజెక్టులో రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. ఇక రావణుడి పాత్రలో కేజీఎఫ్ ఫేమ్ యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ డియోల్ కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. మొదటి భాగం ఈ ఏడాది దీపావళికి ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక పోస్టర్లను విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ పేర్కొంది.






## ‘పుష్ప‘ సినిమాలోని ఆ సూపర్ హిట్ డైలాగ్ నాదే: మంచు లక్ష్మి

టాలీవుడ్ మల్టీటాలెంటెడ్ పర్సనాలిటీ మంచు లక్ష్మి మరోసారి సోషల్ మీడియాలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచారు. తనదైన మేనరిజంతో, ఇంగ్లీష్–తెలుగు కలగలిపిన స్లాంగ్‌తో ఎప్పుడూ వార్తల్లో ఉండే ఆమె, ఈసారి ఏకంగా ఐకానిక్ ‘పుష్ప‘ డైలాగ్‌పై చేసిన వ్యాఖ్యలు నెట్టింట తెగ హల్‌చల్ చేస్తున్నాయి. తాజాగా జరిగిన ఒక ఈవెంట్‌లో పాల్గొన్న లక్ష్మి, స్టేజ్ మీద చేసిన కామెంట్స్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. వివరాల్లోకి వెళితే, అల్లు అర్జున్ కెరీర్‌లోనే మైలు రాయిగా నిలిచిన ‘ఫ్లవర్ అనుకున్నావా.. ఫైర్!‘ అనే డైలాగ్ అసలు తనదేనని ఆమె బాంబు పేల్చారు. “ఆ డైలాగ్ మొదట నేనే చెప్పాను, కావాలంటే నా పాత వీడియోలు చెక్ చేసుకోండి“ అంటూ ఆమె చేసిన ఛాలెంజ్ అందరినీ ఆశ్చర్యపరిచింది. నిజానికి, కొన్నేళ్ల క్రితం ఒక ఇంటర్వ్యూలో తన వ్యక్తిత్వం గురించి వివరిస్తూ “నన్ను ఫ్లవర్ అనుకుంటారు... కానీ నేను ఫైర్“ అని ఆమె అన్న మాటలు ఇప్పుడు మళ్ళీ బయటకు తీస్తున్నారు నెటిజన్లు.దీంతో, సోషల్ మీడియాలో రెండు రకాల చర్చలు నడుస్తున్నాయి. కొందరు ఆమె చెప్పింది నిజమే కదా అని సపోర్ట్ చేస్తుంటే, మీమ్ రాయుళ్లు మాత్రం ఈ కామెంట్స్‌ను తమ స్టైల్‌లో ట్రోల్ చేస్తూ వినోదాన్ని పంచుతున్నారు. మొత్తానికి తన మాటలతో ఎప్పుడూ చర్చల్లో ఉండే మంచు లక్ష్మి, ఈ ‘పుష్ప‘ డైలాగ్ తో మరోసారి సోషల్ మీడియాలో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com